తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, జనవరి 01, 2026 | సంపుటి-2 సంచిక-18 పేజీలు- 10
The Largest Readers Local Digital Daily

## కేసీఆర్‌ను కలిసిన నూతన డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు





(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్) ఇటీవల శాసనసభ, శాసన మండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎంపికైన తన్నీరు హరీష్‌రావు, దేశపతి శ్రీనివాస్ బుధవారం నాడు ఎర్రవల్లిలోని కేసీఆర్ వద్దకు వెళ్ళి కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. తమను ఎంపిక చేసినందుకు కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కేసీఆర్ వారిని అభినందించారు.




# నయా జోష్..

### కొంగొత్త ఆశలతో కొత్తేడాదిలోకి

- నయాసాల్ కు వెల్ కం చెప్పిన జిల్లా వాసులు
- అంబరాన్నంటిన న్యూఇయర్ సంబరాలు
- సోషల్ నెట్ వర్క్ లతో శుభాకాంక్షలు
- ఆయాలయాల్లో పూజలు మెదక్ చర్చిలో ప్రార్థనలు
- కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు





కొంగొత్త ఆశలతో.. ఆకాంక్షలతో 2026 కు స్వాగతం, మదుర స్మృతులు, చేదు జ్ఞాపకాలు మిగిల్చిన 2025 సంవత్సరానికి వీడ్కోలు పలికారు. బుధవారంనాడు సాయంత్రం నుంచి మొదలు కొని అర్ధరాత్రి వరకు ఆనందోత్సావాల నడుమ 2025కు బైబై చెబుతూ 2026 న్యూ ఇయర్ కు వెల్ కం పలికారు. టపాసుల మోతతో.. కేరింతలు నడుమ సంబరాలు అంబరాన్నంటాయి. జిల్లా వ్యాప్తంగా న్యూ ఇయర్ కేకులు కట్ చేస్తూ ఒకరినొకరు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లాలోని ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరగగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ సిఎస్ఐ చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

-మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)

4



## ఓటర్ల మ్యాపింగ్ వారం లోపు పూర్తి చేయాలి!

- భూ భారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
- అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలి
- సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య

2



3

## సిగాచి కేసు ఈనెల 29కి వాయిదా!

- ఎక్స్‌గ్రేషియా చెల్లింపులో ప్రభుత్వ వాటా తేల్చాలని డిమాండ్
- ఇరువాదనలు విన్న కోర్టు

## అదనపు కలెక్టర్‌గా జిల్లాలో పనిచేసిన అధికారికే అవకాశం?

గతంలో ఆర్డీవోగా సేవలందించిన అధికారి..!

3



5

## పటాన్ చెరు కేంద్రంగానే సర్కిల్ కార్యకలాపాలు

జిహెచ్ఎంసి కమిషనర్ ను కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## అక్ష రశిల్పి లక్ష్మణ్ రావుకు కన్నీటి వీడ్కోలు!

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్): ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గ్రామీణ వార్తల ఎడిటర్ గా ప్రసిద్ధి చెందిన టి.లక్ష్మణ్ రావు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన పార్థీవ దేహానికి సాక్షి దిన పత్రిక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వర్దెల్లి మురళీ, ప్రముఖ సంపాదకులు కే.రామచంద్ర మూర్తి, సతీష్ చందర్, మీడియా అకాడమి మాజీ చైర్మన్, బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, ప్రముఖ పాత్రికేయులు మల్లెపల్లి లక్ష్మయ్య, రవి కాంత్ రెడ్డి, పున్నా కృష్ణ మూర్తి, జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, కార్యదర్శి కైలాష్ తదితరులు నివాళి అర్పించారు.

3








# ఓటర్ల మ్యాపింగ్ వారం లోపు పూర్తి చేయాలి!

- **భూ భారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి**
- **జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి, డిసెంబర్ 31(సిరిన్యూస్):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) లో భాగంగా చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్‌ను వేగవంతం చేసి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎన్నికల విభాగపు అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఓటర్ మ్యాపింగ్ పురోగతి, భూభారతి దరఖాస్తుల స్థితిగతులనుసమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, బిఎల్వోలు, బిఎల్వో సూపర్వైజర్ల సమన్వయంతో ఫీల్డ్ స్థాయిలో ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని సూచించారు. ఏఈఆర్ఓ వారిగా రోజువారీ పురోగతి నివేదికలు తీసుకొని రెగ్యులర్‌గా సమీక్షించాలని ఆర్డీవోలకు సూచించారు. జాప్యం జరగకుండా వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలని తహసిల్దార్లకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. పూర్తి పారదర్శకంగా భూభారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, ఎన్నికల విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతలో అందరూ భాగస్వాములు కావాలి



**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి, డిసెంబర్ 31(సిరిన్యూస్):** రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా జాతీయ రహదారి భద్రతా మాసాన్ని జనవ రి 1 నుంచి 31 వరకు జిల్లాలో విస్తృతంగానిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. రహదారి భద్రతా మాసంలో భాగంగా జిల్లావ్యాప్తంగా అవగాహన, ఎన్‌ఫోర్స్‌మెంట్ శిక్షణ, తనిఖీలు, సమీక్ష సమావేశాలు వంటి కార్యక్రమాలతో కూడిన 31 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనవరి 1న రహదారి భద్రతా మాసాన్ని అధికారికంగా ప్రారంభించి, రహదారి భద్ర తపై ప్రతిజ్ఞ, పోస్టర్లు-బ్యానర్ల ఆవిష్కరణ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తదుపరి రోజుల్లో సీట్‌బెల్ట్ వినియోగం, హెల్మెట్ తప్పనిసరి , మద్యం సేవించి వాహనాలు నడపడకూడదని, అధిక వేగం, వాహనం నడుపుతూ మొబైల్ వినియోగం వంటి అంశాలపై కళాశాల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. హెవీ వెహికిల్స్, ఆటో డ్రైవర్లకు ఆరోగ్య, కంటి పరీక్షల నిర్వహణకు క్యాంపులను ఏర్పాటు చేయనున్నట్లు, పాఠశాలల మేనేజ్మెంట్ కు పాఠశాలల బస్సుల సేఫ్టీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్ లను పోలీస్, ఆర్అండ్ బి శాఖలతో కలిసి గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపా రు. యువత భాగస్వామ్యంతో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వాలంటీర్ల ద్వారా ర్యాలీలు, వీధి నాటకాలు నిర్వహించనున్నారు. ఆటో, టాక్సీ, ఆర్టీసీ మరియు భారీవాహన డ్రైవర్లకు సురక్షిత డ్రైవింగ్, ప్రయాణికుల ప్రవర్తన, ప్రథమ చికిత్సపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన, రంగోలి పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించనున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో "సేఫ్ విలేజ్ క్యాంపెయిన్" ద్వారా ఒక గ్రామాన్ని "మోడల్ రోడ్ సేఫ్టీ విలేజ్"గా ఎంపిక చేసి గ్రామస్తులకు రహదారి వినియోగంపై భద్రత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. సినిమా హాళ్లు, బహిరంగ ప్రదేశాలు, ట్రాఫిక్ కూడళ్ల వద్ద రహదారి భద్రతపై చిన్న చిత్రాలు,ఆడియో-వీడియో సందేశా లు ప్రదర్శించనున్నారు. వాహనాల ఫిట్‌నెస్, కాలుష్య నియంత్రణ (పీయూసీ) తనిఖీలు, వాహనాల నిర్వాహనపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రహదారి భద్రతా థీమ్‌తో టాబ్లో ప్రదర్శన ఏర్పాటు చేసి, వాహనదారులకు రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపా రు. రెడ్‌క్రాస్, వైద్యశాఖ సహకారంతో ప్రజలకు, డ్రైవ ర్లకు ప్రథమ చికిత్స, అత్యవసర స్పందనపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జనవరి 29న మీడియా, స్టేక్ హోల్డర్ల సమావేశం నిర్వహించి, చేపట్టిన కార్యక్రమా ల వివరాలు, విజయగాథలు, గణాంకాలను వెల్లడించనున్నారు. జనవరి 31న వాలెడిక్టరీ ఫంక్షన్ నిర్వ హించి ఉత్తమంగా పనిచేసిన అధికారులు, వాలం టీర్లు, పాఠశాలలు, డ్రైవర్లను సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ రహదారి భద్రతా మాసం కార్యక్రమాలలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని, ట్రాఫిక్ నిబంధనలుపాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి, ప్రమాదాల నివారణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు

- **జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి, డిసెంబర్ 31(సిరిన్యూస్):** జిల్లాలో యూరియా నిల్వలు అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళనకు గురి కావద్దని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. జి ల్లాలో ని అన్ని పీఏసీఎస్ సొసైటీలు, సహకార సంఘాలు, అగ్రో కేంద్రాలు, హెచ్ఏసీఏ, డీసీఎంఎస్ కేంద్రాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 4,598 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని అందులో సహకార సంఘాల వద్ద 312 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్లు వద్ద 621 మెట్రిక్ టన్నులు, మార్క్‌ఫెడ్ బఫర్ స్టాక్ 3,665 మెట్రిక్ టన్నులు యూరియా స్టాక్ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. యూరియా సరఫరా విడతల వారీగా నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు.

# అక్ష రశిల్పి లక్ష్మణ్ రావుకు కన్నీటి వీడ్కోలు !



(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్):
ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గ్రామీణ వార్తల ఎడిటర్ గా ప్రసిద్ది చెందిన టి.లక్ష్మణ్ రావు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన ఆంధ్రభూమి, ఉదయం, వార్త, సాక్షి తదితర దిన పత్రికల్లో పనిచేశారు. ఈ రెండు రాష్ట్రాలలోని గ్రామీణ విలేక రులకు ఆయన చిరపరిచితులు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకు నేందుకు ముందుండేవారు. అంతే కాకుండా పాత్రికేయులలోని ప్రతిభను గుర్తించి ఆయా పత్రికల్లో ఉద్యోగాలు ఇప్పించారు. ఎల్లప్పుడు చిరునవ్వుతో అందరిని పలకరించేవారు. జర్నలిస్ట్ కాలనీ గోపన్నపల్లిలో నివాస ముండేవారు. ఆయన పార్థీవ దేహానికి సాక్షి దిన పత్రిక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వర్దేల్లి మురళీ, ప్రముఖ సంపాదకులు కే.రామచంద్ర మూర్తి, సతీష్ చందర్, మీడియా అకాడమి మాజీ చైర్మన్, బీసీ కమిషన్ సభ్యులు తిరుమ లగిరి సురేందర్, ప్రముఖ పాత్రికేయులు మల్లెపల్లి లక్ష్మయ్య, రవి కాంత్ రెడ్డి, పున్నా కృష్ణ మూర్తి, జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, కార్యదర్శి కైలాష్ తదితరులు నివాళి అర్పించారు. మహాప్రస్థానంలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి దినపత్రిక మాజీ ఎడిటర్ కె.శ్రీని వాస్, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, నమస్తే తెలంగాణ మాజీ ఎడిటర్ కట్ట శేఖర్ రెడ్డి, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరి శంకర్, ఎంతో మంది జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



# సిగాచి కేసు ఈనెల 29కి వాయిదా !

- ఎక్స్‌గ్రేషియా చెల్లింపులో ప్రభుత్వ వాటా తేల్చాలని డిమాండ్
- ఇరువాదనలు విన్న కోర్టు

(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్): సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి ఘటన విషయంలో బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. కంపనీ వాదన ప్రకారం పిల్ పెండింగ్‌లో ఉండటం వల్ల కంపెనీ డైరెక్టర్ల వ్యక్తిగత స్వేచ్ఛకు, పౌర హక్కులకు భంగం కలుగుతోందని కంపెనీ తరపు న్యాయవాది వాదించారు. ఇప్పటికే డైరెక్టర్లు ముందస్తు బెయిల్, రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపా రు. ఈ మేరకు ప్రభుత్వం తరపున అడిష నల్ ఏజీ వాదిస్తూ మరో వారం రోజుల్లో ఈ కేసులో చార్జిషీట్ దాఖలు చేస్తామని కోర్టు కు నివేదించారు. అలాగే పరిహారానికి సంబంధించిన 'పోస్ట్ డేటెడ్ చెక్కులు' ప్రస్తుతం జిల్లా లేబర్ కమిషనర్ కార్యాల యంలో ఉన్నాయని, త్వరలోనే వాటిని బాధి తులకు పంపిణీ చేస్తామని తెలిపారు. మిస్సింగ్ అయిన ఎనిమిది మందికి సంబం ధించి మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినట్లు కోర్టుకు తెలిపారు. దీనితో వారంతా అధికారికంగా మరణించినట్లు ధ్రువీకరించబడిందన్నారు. అడ్వకేట్ వసు ధ నాగరాజ్ వాదన ప్రకారం పరిహా రం విషయంలో కంపెనీ చెబుతున్న ద్వంద్వ మాటలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మొదట రూ.కోటి ఇస్తామని చెప్పి, ఇప్పుడు కేవలం రూ.42 లక్షలకే పరిమితం చేయ డంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అలాగే, ఎక్స్ గ్రేషియా చెల్లింపులో ప్రభుత్వ వాటా ఎంత అనే దానిపై స్పష్టత ఇవ్వాలని డి మాండ్ చేశారు. కాగా అన్ని అంశాలపై పూర్తి స్థాయి అప్‌డేట్స్‌తో రావాలని ఆదేశి స్తూ కోర్టు తదుపరి విచారణను జనవరి 29కి వాయిదా వేసింది.

SIGACHI



## అదనపు కలెక్టర్‌గా జిల్లాలో పనిచేసిన
# అధికారికే అవకాశం?

- గతంలో ఆర్డీవోగా సేవలందించిన అధికారి

(ప్రత్యేక ప్రతినిధి -సిరిన్యూస్) సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ బదిలీపై నల్గొండ జిల్లా కలెక్టర్‌గా వెళ్ళిన విషయం తెలిసిందే. అయితే అతని స్థానంలో ఇంకా ఎవరినీ నియమించలేదు. విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లాలో పనిచేసిన అధికారినే అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిసింది. జిల్లాలో ఆర్డీవోగా పనిచేసిన ఓ అధికారి బదిలీపై వెళ్ళారు. పదోన్నతితో అదనపు కలెక్టర్‌గా సదరు ఆర్డీవోగా పనిచేసిన అధికారినే నియమించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. త్వరలోనే అదనపు కలెక్టర్ నియామకం జరగనున్నట్లు తెలిసింది.



## ఎమ్మెల్యే నవీన్ యాదవ్
# క్యాలెండర్ ఆవిష్కరణ

**సదాశివపేట. డిసెంబర్ 31.** (సిరి న్యూస్) బుధవారం నాడు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేతుల మీదుగా 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. సదాశివపేట నవీన్ సేన యువ నాయకులు రాహుల్, చిన్న, లవ కుమార్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ నవీన్ యాదవ్ ను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందు ఉంటామని అన్నారు.




# నయా జోష్..

## కొంగొత్త ఆశలతో కొత్తేడాదిలోకి

- నయా సాల్ కు వెల్ కం చెప్పిన జిల్లా వాసులు
- అంబరాన్నంటిన న్యూఇయర్ సంబరాలు
- సోషల్ నెట్ వర్క్ లతో శుభాకాంక్షలు
- ఆయాలయాల్లో పూజలు మెదక్ చర్చిలో ప్రార్థనలు
- కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

**మెదక్ ప్రతినిధి;డిసెంబర్ 31(సిరి న్యూస్):** కొంగొత్త ఆశలతో..ఆకాంక్షలతో 2026 కు స్వాగతం, మధురస్మృతులు, చేదు జ్ఞాపకాలు మిగిల్చిన 2025 సంవత్సరానికి వీడ్కోలు పలికారు.నూతన అవిష్కరణలతో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత,విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజానీకం 2026 లోకి అడుగిడారు.న్యూఇయర్ లో అభివృద్ధియే ధ్యేయంగా సరికొత్త ప్రణాళికలతో ప్రజా ప్రతినిధులు,అధికారులు ముందుకుసాగుతామన్నారు. బుధవారంనాడు సాయంత్రం నుంచి మొదలు కొని అర్ధరాత్రి వరకు ఆనందోత్సావాల నడుమ 2025కు బైబై చెబుతూ 2026 న్యూ ఇయర్ కు వెల్ కం పలికారు.టపాసుల మోతతో..కేరింతలు నడుమ సంబరాలు అంబరాన్నంటాయి.జిల్లా వ్యాప్తంగా న్యూ ఇయర్ కేకులు కట్ చేస్తూ ఒకరినొకరు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.జిల్లాలోని ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరగగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ సిఎస్ఐ చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పాలన పరంగా గత ఏడాదిలో ఎదురైనా అనుభవాలను గుణపాఠాలుగా మార్చుకొని మరింత పట్టుదలతో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కృషిచేస్తామని ప్రజా ప్రతినిధులు అధికారులు స్పష్టం చేస్తున్నారు .ప్రజా పాలన తో ప్రజలకు మరింత దగ్గరవుతూ ఆరు గ్యారెంటీలు అమలు చేసే దిశగా చర్యలు చేపడతామని ప్రజాప్రతినిధులు ధీమా వ్యక్తంచేస్తున్నారు

### ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి కోరారు. పాత సంవత్సరం లోని లోపాలను సరిదిద్దుకొని కొత్త సంవత్సరం లో జరిగే పనులపై దృష్టి సారించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అయన కోరారు.జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా తనవంతు కృషిచేస్తానన్నారు.జిల్లా ప్రజలకు, బిఆర్ఎస్ శ్రేణులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

### ప్రజలకిచ్చినా హామీలు నెరవేర్చలా పోరాటం చేస్తా: సునీతా లక్ష్మా రెడ్డి , నర్సాపూర్ ఎమ్మెల్యే



అధికారంలోకి వచ్చి రెండేండ్లు దాటినా రేవంత్ సర్కార్ ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయింది.ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలా కృషిచేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు.నియోజక వర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తా. ఎప్పటికప్పుడు ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ ప్రజలను సమీకరించి పోరాటాలు చేపడుతానన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ప్రజలకు, బిఆర్ఎస్ శ్రేణులకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు

### జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: కలెక్టర్ రాహుల్ రాజ్



జిల్లా ప్రజలకు కలెక్టర్ రాహుల్ రాజ్ శుభాకాంక్షలు తెలిపారు.2026 ఏడాది ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని, ఎల్లవేళలా మంచి జరగాలనే ఆకాంక్ష వెలిబుచ్చారు. 2025 లో ఎదురైన అనుభవాలను సానుకూలంగా మల్చుకుని, 2026 నూతన సంవత్సరంలో మరింత పట్టుదల, నిర్విరామ కృషితో విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో కొత్త సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ జిల్లాను మరింత వడివడిగా ప్రగతి పథాన పయనింపజేసేందుకు కలిసికట్టుగా కృషిని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపునందించే సంవత్సరం కావాలని కలెక్టర్ అభిలాషించారు.

### జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతా: వివేక్ వెంకట స్వామి జిల్లా ఇంచార్జి మంత్రి



మెదక్ జిల్లా ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు జిల్లా ఇంచార్జి మంత్రి గా అహర్నిశలు కృషిచేస్తానని జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. తెలంగాణ లో ప్రసిద్ధిగాంచిన ఏడు పాయల దేవస్థానం, మెదక్ చర్చి అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.గత ప్రభుత్వాలు చేయలేని పనులను చేపట్టి ప్రజల మన్ననలు చురగొంటామన్నారు కొత్త సంవత్సరంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సర్కార్ కొత్త నిర్ణయాలతో ముందుకు సాగుతుందన్నారు. జిల్లా ప్రజలకు, అధికారులకు,కాంగ్రెస్ శ్రేణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

### పేదల సంక్షేమమే లక్ష్యం: డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ ఎమ్మెల్యే మెదక్



నియోజక వర్గ ప్రజలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావ్ అన్నారు.ఆరు గ్యారెంటీల అమలు తో పాటు పేదలకిచ్చినా హామీలన్నీ అమలుచేసే దిశగా చర్యలు చేపడుతామన్నారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషిచేస్తానన్నారు. కొత్త సంవత్సరంలో అందరికి మంచి జరగాలని, నియోజక వర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుణ్ణి మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.మరోసారి మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు న్యూఇయర్ శుభాకాంక్షలు

### జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి**



మెదక్ జిల్లా ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు.ఈ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో జీవించాలని భగవంతుడిని వేడుకుంటున్న. ఈ నూతన 2026 సంవత్సరంలో నూతన ఉత్సాహంతో నూతన పనులను ప్రారంభించి ఆనందంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.నూతన సంవత్సర వేడుకలు జాగ్రత్తగా నిర్వహించుకోవాలని సూచించారు.

# పటాన్ చెరు కేంద్రంగానే సర్కిల్ కార్యకలాపాలు

## జిహెచ్ఎంసి కమిషనర్ ను కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు డిసెంబర్ 31, (సిరి న్యూస్):** దశాబ్దాల చరిత్ర తో పాటు నియోజకవర్గ కేంద్రం గా కలిగిన పటాన్ చెరు డివిజన్ పరిధి లోని జిహెచ్ఎంసి పటాన్ చెరు సర్కిల్ కార్యాలయాన్ని స్థానికంగానే కొనసాగించాలని, లేని పక్షంలో ప్రజలతో పాటు పాలనా పరంగా తీవ్ర ఇబ్బందులు నెల కొంటాయని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. బుధవారం హైదరాబాదు లోని బల్దియా ప్రధాన కార్యాల యంలో జిహెచ్ఎంసి కమిషనర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. బల్దియా పునర్వ్యి భజ న ప్రక్రియలో భాగంగా పటాన్ చెరు కేంద్రం గా ఏర్పాటు చేసిన బల్దియా సర్కిల్ కార్యాల యాన్ని ఇటీవల పరిపాలన సౌలభ్యం పేరుతో తెల్లాపూర్ పరిధి లోని మున్సిపల్ కార్యాలయం లోకి మార్చారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ కేంద్రంతో పాటు ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు మొత్తం పటాన్ చెరు కేంద్రంగా సేవలు అందిస్తున్నాయని, సర్కిల్ కార్యాలయాన్ని తెల్లాపూర్ కి మార్చడం ద్వారా పరిపాలనా పరంగా ఇబ్బందులతో పాటు పటాన్ చెరు, జేపీ కాలనీ, ముత్తంగి డివిజన్ ల ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. పరిపాలన పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక వసతులతో, ప్రజలందరికీ అందుబా టులో ఉండే విధంగా గతంలోనే పటాన్ చెరు పట్టణంలో సర్కిల్ కార్యాలయాన్ని నిర్మించామని తెలిపారు. నూతన సర్కిల్ ఏర్పడే వరకు సైతం పటాన్ చెరు కేంద్రంగానే పాత సర్కిల్ కార్య కలాపాలు కొన సాగాయని తెలిపారు. తక్షణమే పటాన్ చెరు కేంద్రంగా సర్కిల్ కార్యకలాపాలు నిర్వహించేలా ఆదేశాలు జారీచేయాలని కమిషన ర్ కర్ణన్ ను ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్, ప్రజలకు మెరుగైన పరిపాలన సేవలు అందించడమే తమ లక్ష్యమని, అతి త్వరలో పటాన్ చెరు కేంద్రంగానే సర్కిల్ కార్యకలాపాలు కొనసాగుతాయని తెలిపారు.



# రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్య వినోద సమ్మేళనం

- **కొత్తలాపూర్ మహాత్మా జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంగ్లీష్ మూవీ ప్రదర్శనకు శ్రీకారం**

**సంగారెడ్డి డిసెంబర్31 (సిరి న్యూస్)** జిల్లాలో మండల రిసోర్స్ సెంటర్లకు అందించిన ప్రొజెక్ట ర్, స్క్రీన్, స్పీకర్ యూనిట్ లను వినియోగిస్తూ జిల్లాలో మొట్టమొదటిసారిగా కొత్లాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో బుధవారం రాత్రి విద్యార్థినులకు ఇంగ్లీష్ మూవీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై విద్యార్థినులతో కలిసి సినిమాను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తొలిసారిగా ఈ రెసిడెన్షియల్ పాఠశాలలోనే సినిమా ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులకు వినోదంతో పాటు ప్రేరణాత్మక, స్ఫూర్తిదాయకమైన సినిమాలను స్క్రీన్ ద్వారా చూపించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ విధానంతో జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సినిమాలు కేవలం వినోదానికే కాకుం డా, వాటి ద్వారా నీతి, విలువలు, మంచి నిర్ణయాలు నేర్చుకోవాలని విద్యార్థినులకు సూచించారు. చూసి మర్చిపోకుండా, చూసిన దానినుంచి స్ఫూర్తి పొందే లా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇంగ్లీష్ తో పాటు తెలుగు, హిందీ భాషల సినిమాలను కూడా



ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ విధంగా భాషలను అర్థం చేసుకొని, ఆయా భాషలపై విద్యార్థులకు పట్టు సాధించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థులందరికీ కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనపర్చాలి

- హైదరాబాద్ సహోదయ స్కూల్ కాంప్లెక్స్ చైర్ పర్సన్ అమీర్ ఖాన్
- టాలీవుడ్ హీరో శ్రీరామ్ నిమ్మల
- అలరించిన వివేకానంద సాంస్కృతి కార్యక్రమాలు
- చక్కటి ప్రతిభను కనపరిచిన విద్యార్థులు

**గుమ్మడిదల, డిసెంబర్ 31 (సిరి న్యూస్ ):** విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతి రంగాలలో కూడా చక్కటి ప్రతిభను కనపరచాలని హైదరాబాద్ సహోదయ స్కూల్ కాంప్లెక్స్ చైర్ పర్సన్ అమీర్ ఖాన్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మడిదలలోని వివేకానంద గ్లోబల్ హై స్కూల్ లో ఉత్కర్ష్ పేరుతో పాఠశాల 29 వ వార్షికోత్సవ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివేకానంద విద్యాసంస్థల చీఫ్ అడ్వైజర్ మల్లారెడ్డి, చైర్మన్ చిమ్ముల మహిపాల్ రెడ్డి, డైరెక్టర్ నందిని షత్పతి, వివేకానంద గ్లోబల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి నాయక్ నవేరి, మాజీ సర్పంచ్ తులసీదాస్ తో కలిపి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చదువుతో పాటు ఇతర అన్ని రంగాల్లో తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుకునే సమయంలో క్రమశిక్షణను అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్నారా లేదన్న విషయం ముఖ్యం కాదని వారి చదువు పట్ల శ్రద్ధ ఏ విధంగా ఉందని పర్యవేక్షించాలన్నారు. చిన్నతనంలో విద్యార్థులు సెల్ ఫోన్ ల ఆకర్షణకు గురికాకుండా ఉండేందుకు ప్రతి తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. వివేకానంద అంటేనే ఇండియాలో గొప్ప గుర్తింపు ఉన్న పేరు ఆ పేరు మీద పాఠశాల నడపడం చాలా సంతోషకరమైన విషయమని సినీ



పరిశ్రమ టాలీవుడ్ హీరో శ్రీరామ్ నిమ్మల అన్నారు. క్రమశిక్షణ నేర్చుకుంటే భవిష్యత్తులో ముందడుగు వేయగలతారన్నారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, నల్లవల్లి సర్పంచ్ కొరివిరాణి, బిజిలిపూర్ సర్పంచ్ పెంటమ్మ, మైత్రి ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వివేకానంద గ్లోబల్ హై స్కూల్ లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అలరించారు. చక్కటి డాన్స్, నృత్యాలను ప్రదర్శించిన చిన్నారి విద్యార్థులు పలువురి ప్రశంసలను అందుకున్నారు.



# అధికారులను కలిసిన ఇస్లాంపూర్ సర్పంచ్ సంతోష్ రెడ్డి

**తూప్రాన్ డిసెంబర్ 31 సిరి న్యూస్** తూప్రాన్ మండలంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి గెలిసిన సర్పంచ్ అభ్యర్థి గొల్లపల్లి సంతోష్ రెడ్డి తూప్రాన్ లోని పలువురు అధికారులను బుధవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు తూప్రాన్ మండల సర్పంచ్ పురముల అధ్యక్షుడు గొల్లపల్లి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచిగా గెలవడంతోపాటు సర్పంచ్ పురంల అధ్యక్షుడుగా ఎన్నికైన శుభసందర్భన అధికారులను కలవడం జరిగిందని ఈ సందర్భంగా తూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్రారెడ్డిని కలిసి తన గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలకు సహకరించాలని అదేవిధంగా తన గ్రామం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా సహకరిస్తామని ఆర్ డి ఓ ను కలిసి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు తరువాత తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పోలీస్ యంత్రాంగానికి అన్నివేళలా సహాయ సహకారాలు తమ







గ్రామం నుంచి అందిస్తామని డిఎస్పి నరేందర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించడం జరిగింది అదేవిధంగా తూప్రాన్ మండల తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగిందని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించడం జరిగిందని అన్ని శాఖల అధికారులతో కలవడం జరిగిందని తన గ్రామ అభివృద్ధికి అధికారుల సహాయ సహకారాలు అందించాలని అదేవిధంగా గ్రామ ప్రజలను నాయకులను చట్టాలకు లోబడి ఉండేలా క్రమశిక్షణ పద్ధతిని పాటించాలని ప్రజలతో ప్రజల నాయకుడిగా ఉంటానని ఇస్లాంపూర్ సర్పంచ్ తూప్రాన్ మండల సర్పంచ్ పొరంల అధ్యక్షుడుసర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి ఇస్లాంపూర్ గ్రామ ప్రజలకు తూప్రాన్ మండల ప్రజలకు నాయకులకు అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

## తూప్రాన్ తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి

# ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



**తూప్రాన్ డిసెంబర్ 31 సిరి న్యూస్** తూప్రాన్ మండల్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి బుధవారం రోజు ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనఖీ చేశారు ఆసుపత్రిలో అడ్మిట్ అయి ఉన్న పేషంట్లను ఏ విధంగా చికిత్సలు అందిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా రోజువారీగా ఆసుపత్రికి వచ్చే పేషెంట్లను ఏ విధంగా వారికి సహకరిస్తున్నారు గమనిస్తూ ఆస్పత్రిలోని ప్రతి వార్డును స్వయంగా పరిశీలించారు వారికి అందుతున్న సేవలు ఆసుపత్రిలో గల సేవలు సిబ్బంది అందిస్తున్న సేవల గురించి తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆస్పత్రి సిబ్బందికి ప్రభుత్వ దవాఖానకు వచ్చేవారు మధ్యతరగతి పేదవారు ఎక్కువగా వస్తుంటారు వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి వారికి అవసరమైన వైద్యం అందిస్తూ సరిపడా పరీక్షలు నిర్వహించి మందులు అందించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అమర్ సింగ్ తో మాట్లాడుతూ రోజువారిగా వచ్చే పేషెంట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి కూడా రక్త పరీక్షలు చేయించుకున్నారు తనతో పాటు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు ప్రజలకు ఈ ఉచిత ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు ఉంటాయని తూప్రాన్ తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు

## నూతన సంవత్సర వేడుకలు

# జాగ్రత్తగా జరుపుకోవాలి

- తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్



**తూప్రాన్ డిసెంబర్ 31 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోను మండలం పరిధిలోను యువకులు ప్రజలు నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరగాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ బుధవారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని డిసెంబర్ 31 సందర్భంగా తూప్రాన్ సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ బృందాలు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు నూతన సంవత్సరంలో కోర్టుల చుట్టూ తిరిగే సమస్యలు తెచ్చుకోవద్దని ఫామ్ హౌస్ రిసార్ట్ లలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టి ఇబ్బందులకు గురికావద్దని యువత మద్యం సేవించి వాహనాలు నడుపుతూ రోడ్డుపైకి రావొద్దని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే వాహనాలు సీజ్ చేసి కేసులు పెట్టి కోర్టుకు అప్పగించడం జరుగుతుందని రోడ్ల పైన త్రిబుల్ డ్రైవింగ్ లైసెన్ లేకుండా మైనారులు బైకులు నడిపితే తల్లిదండ్రులదే బాధ్యత పైగా తల్లిదండ్రుల పైన కేసులు చేయాల్సి ఉంటుందని మైనారులకు వాహనాలు ఇవ్వకూడదని తూప్రాన్ డిఎస్పీ నరేందర్ గౌడ్ హెచ్చరించారు డివిజన్ పరిధి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు,

## తూప్రాన్ మున్సిపాలిటీలో ముసాయిదా

# మున్సిపల్ ఓటర్ జాబితా రేపు ప్రదర్శన






**తూప్రాన్ డిసెంబర్31 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ జాబితా సందర్భంగా బుధవారం రోజు అక్టోబర్ 1, 2025 న కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన అసెంబ్లీ ఓటరు జాబితాను ప్రాతి పదికగా తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం మున్సిపల్ ఓటర్ జాబితాను వార్డు వారీగా విభజించి తూప్రాన్ మున్సిపాలిటీకి సంబంధించిన ముసాయిదా మున్సిపల్ ఓటర్ జాబితాను రేపు అనగా జనవరి 1, 2026 న ప్రజల పరిశీలనార్థం ప్రదర్శించనున్నట్లు తూప్రాన్ ఆర్ డి ఓ జయ చంద్రా రెడ్డి తెలిపారు ఈ రోజు తూప్రాన్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి వార్డ్ వారిగా తయారు చేస్తున్న ఓటరు జాబితాను మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తో కలిసి పరిశీలించి సిబ్బంది కి సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆర్ డి ఓ మాట్లాడుతూతూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 16 వార్డులకు సంబంధించి 32 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ స్టేషన్ వారీగా ఈ ముసాయిదా ఓటర్ జాబితాను ఉంచి ప్రజల నుండి అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారుఈ ప్రక్రియలో కొత్త ఓటర్ల నమోదు గానీ ఉన్న ఓటర్ల పేర్ల తొలగింపు గానీ జరగదని స్పష్టం చేశారు అయితే వార్డు వారీగా జరిగిన విభజనలో ఒక వార్డుకు చెందిన ఓటరు పేరు వేరే వార్డులో నమోదై ఉంటే అటువంటి అంశాలపై మాత్రమే అభ్యంతరాలు స్వీకరించి సంబంధిత విచారణ అనంతరం అవసరమైన సవరణలు చేయనున్నట్లు తెలిపారు ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలన్నింటినీ పరిశీలించిన తరువాత తుది మున్సిపల్ ఓటర్ జాబితాను జనవరి 10, 2026 న ప్రదర్శించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్లు ఆర్ డి ఓ జయ చంద్రా రెడ్డి తెలిపారు కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు



# చెరువు బఫర్ జోన్ కబ్జా చేసిన సీడ్ పరిశ్రమ యాజమాన్యం

- అడ్డంగా గేటు ఏర్పాటు...
- పరిశ్రమ ముందు గ్రామస్తుల ఆందోళన...

**మనోహరాబాద్, డిసెంబర్ 31. సిరి న్యూస్.** సీడ్ పరిశ్రమ యజమాని ఏకంగా చెరువు స్థలాన్ని కబ్జా చేసి తన పరిశ్రమకు వెళ్లడానికి గేటు ఏర్పాటు చేసుకున్నాడు. ఇది గమనించిన గ్రామస్తుల తో పాటు సర్పంచ్, ఉపసర్పంచ్, వాడు సభ్యులు పరిశ్రమ ముందు ఆందోళనకు దిగారు. మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్న పల్లిచెరువు బఫర్ జోన్ లో ఎవరు వెళ్లడానికి వీలు లేకుండా కంచెను ఏర్పాటు చేసి పరిశ్రమకు వెళ్లడానికి గేటును నిర్మించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు బుధవారం పరిశ్రమ ముందు ఆందోళనకు దిగారు. స్థానిక సర్పంచ్ రాజనర్సింహ, ఉప సర్పంచ్ రామిరెడ్డి, కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తక్షణమే చెరువు స్థలాన్ని కబ్జా చేసి ఏర్పాటు చేసిన కంచెను, నిర్మించుకున్న గేటును తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామ కార్యదర్శి పరిశ్రమ యాజమాన్యానికి నోటీసు జారీ చేశారు. ఇంతకు ముందు కూడా ఈ పరిశ్రమ బఫర్ జోన్లో రోడ్డు వేశారని అప్పుడు కూడా ఆందోళన చేయడంతో తొలగించారని వారు అన్నారు. మత్స్యకారులకు చేపలు పట్టుకాకుండా, పశువులు నీరు తాగకుండా చెరువులోకి వెళ్లకుండా ఇలా చేయడం పై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈ విజయ్ ను వివరణ కోరగా బఫర్ జోన్లో గేట్ పెట్టడం నిజమని వెంటనే తొలగించాలని నోటీస్ ఇచ్చామని అన్నారు.లేకపోతే చట్టరీత్య పరిశ్రమపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## కెవిబి ఫౌండేషన్ నూతన ఆంగ్ల

# సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**గజ్వేల్ డిసెంబర్ 31(సిరి న్యూస్)** మెదక్ పార్లమెంట్ సభ్యులు మధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా కెవిబి ఫౌండేషన్ వారి ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, టెలికం బోర్డు మెంబర్ కమ్మరి శ్రీను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు నత్తి శివ కుమార్, సిద్దిపేట దిశా కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి,బిజెపి నాయకులు నలగామ శ్రీనివాస్, పబ్బ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# గంజాయిని సేవిస్తున్న వ్యక్తి అరెస్ట్

- ఇంట్లో పెంచిన గంజాయి మొక్కను స్వాధీనం చేసుకున్న పోలీసులు



**గజ్వేల్ డిసెంబర్ 31(సిరి న్యూస్)** గజ్వేల్ ఎ.సి.పి K నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోజున కుకునూర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల లకుడారం గ్రామంలో గత 6 సంవత్సరాల నుండి అద్దెకు నివాసం ఉంటున్న S.K రాకిబుల్ తండ్రి :అలీ హాసన్, వ 35 , వృత్తి: లేబర్, కులం: ముస్లిం , R/O: చైటోని లాల్ గోల .మండలం. మరీదాబాద్ .వెస్ట్ బెంగాల్ ప్రాంతానికి చెందిన వ్యక్తి లకుడారం గ్రామంలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.తనకు గంజాయి తాగే అలవాటు ఉన్నందున హైదరాబాద్ వెళ్లి గుర్తు తెలియని వ్యక్తి దగ్గర గంజాయి కొనుగోళు చేసి, తాగేవాడు. కూలీపని దొరకగా గంజాయి కొనుగోళు చేయుటకు డబ్బులు లేక అద్దెకు ఉంటున్నా వెనకాలి స్థలంలో గత 4 నెలల క్రితము నుండి గంజాయి ని సాగుచేసి ఆ చెట్టు నుండి ఆకులను తేంపి వాటిని ఎండ బెట్టి పొడి చేసి సిగరేట్ లో వేసుకుని తాగేవాడు నమ్మదగిన సమాచారంతో పోలీస్ లు అతడు ఉంటున్న ఇంటికి వెళ్లి సాగు చేసిన గంజాయి మొక్కను అందాజ 140 గ్రాములు. స్వాదీనం చేసుకుని నేరస్తుడిని రిమాండ్ కు తరలించారు

## పోలీస్ రిటైర్మెంట్ వృత్తికే కాని తన వ్యక్తిత్వానికి కాదు




**గజ్వేల్ డిసెంబర్ 31(సిరి న్యూస్)** గజ్వేల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కాసుల ఉమ్మారెడ్డి 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని బుధవారం పదవి విరమణ చేయడం జరిగింది. పట్టణంలో గల పిఎన్ఆర్ గార్డెన్ లో వీడ్కోల కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా విధులు నిర్వహించి ఆరోగ్యంగా రిటైర్ అవుతున్న ఉమ్మారెడ్డిని అభినందించి కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటో ను అందజేశారు. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి. గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఉమ్మారెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# రాజకీయాల్లో నాయి బ్రాహ్మణులు ముందుండాలి



- నాయి బ్రాహ్మణ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాగభూషణం

**సంగారెడ్డి: బుధవారం 31 (సిరి న్యూస్)** రాజకీయ సమీకరణాలలో నాయి బ్రాహ్మణులు ముందుండి ఉనికిని చాటాలని నాయి బ్రాహ్మణ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగభూషణం, పట్టణ అధ్యక్షులు లకుడాలం మాణిక్ ప్రభు, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు యాదయ్యలు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నాయి బ్రాహ్మణ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లకు బుధవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ కార్యాలయంలో ఆత్మీయ సన్మానం చేసి మాట్లాడారు. మనిషి పుట్టుక నుండి చావు వరకు ప్రతి పనిలో ముందుండే నాయి బ్రాహ్మణులు రాజకీయ రంగంలో మరింత ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. నాటి కాలంలో నాయి లైన నందవంశ రాజులు రాజ్యాలను ఏలారని గుర్తు చేశారు. నిస్వార్థ ముఖ్యమంత్రిగా సేవలందించిన నాయి బ్రాహ్మణ కర్పూరి ఠాకూర్ స్ఫూర్తితో నాయిలందరూ రాజకీయంగా మరింత ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు. రాజకీయాలలో అనిచ్చితత్వం కొరబడటం రాజకీయ సమీకరణాల ఆవశ్యకతను సూచిస్తుందన్నారు. జిల్లాలో పోటీ చేసిన నాయి బ్రాహ్మణులు అందరూ గెలుపొందడం పోతులూరి వీరబ్రహ్మం కాలజ్ఞానం మేరకు భవిష్యత్తు రాజకీయాల్లో నాయిలు ముందుంటారని సూచిస్తుందన్నారు. అవకాశం ఉన్న ప్రతి స్థానంలో రాజకీయంగా నాయి బ్రాహ్మణులు పోటీలో ఉండాలని సూచించారు. గెలుపొందిన నాయి బ్రాహ్మణ నాయకులు వృత్తిదారుల ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. సమాజంలో నాయిలు అస్పృశ్యతకు లోను కాకుండా మరింత సంఘటితం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివకాంతం, జిల్లా నాయకులు వీరన్న, సత్యం, ఆంజనేయులు, మురళి, ఉద్యోగ సంఘాల గౌరవ అధ్యక్షులు కిష్టయ్య, సుధామణి, పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రి, వర్కింగ్

# జీపీఓల మండల కార్యావర్గం ఎన్నిక



**ఝరాసంగం డిసెంబర్ 31 సిరి న్యూస్ :** రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఝరాసంగం మండలానికి చెందిన గ్రామ పాలనాధికారుల నూతన కార్యావర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. మండల కమిటి అధ్యక్షులుగా ఇ.విజయ్, ఉపాధ్యక్షులుగా పి.శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా ఎం. మల్లేషం, కార్యదర్శిగా ఎన్.నవీన, కోశాధికారిగా ఎండి.లతీఫ్, సలహాదారుగా పి.పరమేశ్వర్, కార్యవర్గ సభ్యులుగా జీపి రత్నం, జ్యోతి, నర్సిములును ఎన్నకోవడం జరిగిందని తెలుపుతూ ఉన్న ప్రతిని డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్‌రావుకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐలు రామారావు, సాయికుమార్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# బావి తరాలకు బంగారు బాట వేసే విద్యార్థులను అందించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు
- టీటీయూ జిల్లా క్యాలెండర్ రెండు చోట్ల ఆవిష్కరణ



**పటాన్ చెరు, డిసెంబర్ 31, (సిరి న్యూస్):** భవిష్యత్ తరాలకు బంగారు విద్యార్థుల ను అందించే గురు తర బాధ్యత ఉపాధ్యాయుల పై నే ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం నాడు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లుచే తెలంగాణ టీచర్స్ యూనియన్ టి టి యు సంగారెడ్డి జిల్లా క్యాలెండర్ ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పటాన్ చెరు తో పాటు, ఎం పీ పీ ఎస్ బీరంగూడ పాఠశాలలో రెండు చోట్ల ఆవిష్కరించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని భావితరాలకు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులకు ఉందని అన్నారు. అనంతరం పటాన్ చెరు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల టిటియు నిరంతరం పనిచేస్తుందని అదేవిధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి టీ యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యం.మోహన్, జిల్లా అధ్యక్షులు పి ప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రవికుమార్, కంది మండల అధ్యక్షులు తుల్జారాం, సదాశివపేట మండల అధ్యక్షులు జగన్మోహన్, మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, పటాన్ చెరు బాలుర ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు, బీరం గూడ, పటాన్ చెరు ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ లు ఝాన్సీ రాణి, విజయ లక్ష్మి, ఉపాధ్యాయులు జ్యోతి, జయశ్రీ, సీతాలక్ష్మి, నర్సింలు, రవికుమార్, సుధారాణి, కవిత, పద్మజా, ఫాతిమా, లలిత, మాధవి, పద్మ, జ్యోత్స్న, సంగీత, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# 2026 సంవత్సరం అందరికీ కలిసి రావాలి

- మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్



**సదాశివపేట.డిసెంబర్ 31. (సిరి న్యూస్)** 2025 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2026 సంవత్సరం ప్రతి ఒక్కరికి కలిసే రావాలని మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మాజి వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 2026 సంవత్సరంలో సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నన్నారు.మన దేశం సుభిక్షంగా ఉండాలని ప్రపంచ దేశాలన్నింటికీ భారతదేశం ఒక ఆదర్శ దేశంగా పేరు ప్రతిష్టలు రావాలని వేడుకుంటునన్నారు.

# పీఆర్ టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**గుమ్మడిదల రూరల్ , డిసెంబర్ 31 ( సిరి న్యూస్ )** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పిఆర్ టియుటిఎస్ ద్వారా ఏర్పాటు చేయబడిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు బుధవారం గుమ్మడిదల మండల స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ పౌలిన చేతుల మీదుగా ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ యూనియన్ ఎప్పుడూ కూడా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతుందని ఈ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రశాంతంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు రామచంద్ర రెడ్డి రాజు శ్రీనివాస్జిల్లా బాధ్యులు సునీత గుమ్మడిదల మండల పిఆర్ టియుటిఎస్ అధ్యక్షులు జి ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి పి విజయకుమార్ అసోసియేట్ అధ్యక్షులు విశ్వనాథ్ సెక్రటరీ మురళి దోమడుగు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్మహిళా సెక్రటరీ ఝాన్సీ సంఘ బాధ్యులు వాణి పుష్పలత తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలకు ప్రొజెక్టర్ బహుకరించిన సర్పంచ్



**ఝరాసంగం డిసెంబర్ 31 సిరి న్యూస్:** విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు సులభంగా నేర్చుకునే విధంగా ఉండాలని ఉద్దేశంతో ఝరాసంగం మండల పరిధిలోని బోరేగావ్ గ్రామ సర్పంచ్ పోలీస్ నాగేందర్ పాటిల్ పాఠశాలకు ప్రొజెక్టర్ ను బహుకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. చదువులో టెక్నాలజీని ఉపయోగించుకునే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు.అనంతరం విద్యార్థులకు,ఉపాధ్యాయులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయులు ఇలియాస్ నాగభూషణం సర్పంచ్ ను సన్మానించారు.



# జిల్లా రెవెన్యూ అధికారి బాధ్యతలు



**అందోల్ డిసెంబర్ 31 (సిరిన్యూస్)** సంగారెడ్డి జిల్లా జిల్లా రెవిన్యూ అధికారిగా బుధవారం బాధ్యతలను స్వీకరించిన ఆర్.పాండు.

# బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం




- నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి..

**పెద్ద శంకరంపేట డిసెంబర్ 31 (సిరి న్యూస్)** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని . గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి పరిస్థితి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆరేపల్లి గ్రామం మాజీ సర్పంచ్ శంకర్రావు తో పాటు దాదాపు 50 మందికి పైగా మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్. మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు బిజెపి నాయకులు కార్యకర్తలు వివరించాలన్నారు. బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలు విజయ్ వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వార్డ్ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. ప్రధాన కార్యదర్శి కృష్ణ. బీజేవైఎం అధ్యక్షుడు బొగుడాల కృష్ణ. నాయకులు సుధాకర్ అనిల్. అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మండల విద్యాధికారి ఆధ్వర్యంలో పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్ విడుదల



**వెల్దుర్తి,డిసెంబర్ 31, (సిరి న్యూస్):** వెల్దుర్తి మండల విద్యాధికారి ఎన్. సీతారాం ఆధ్వర్యంలో బుధవారం వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూటీఎస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా విద్యాశాఖ అభివృద్ధి, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, విద్యార్థుల భవిష్యత్తు కోసం యూనియన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఐక్యతతోనే నాణ్యమైన విద్య సాధ్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి



- నేటి నుంచే స్పెషల్ క్లాస్ లు
- సంగారెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు

**పటాన్ చెరు, డిసెంబర్ 31, (సిరి న్యూస్)**<సంగారెడ్డి జిల్లాలో పదో తరగతి విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి పెట్టామని సంగారెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం నాడు ఆయన పట్టణం లోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 6, 10 తరగతుల విద్యార్థుల తో ప్రత్యేకంగా చర్చించారు. టీచర్లు రెగ్యులర్ గా లెసన్ ప్లాన్ లు రాసుకుని, టి ఎల్ ఎం వినియోగిస్తూ తరగతి లో బోధన చేయాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల కు ఒకటో తేదీ నుంచి అంటే నేటి నుంచి ఉదయం, సాయంత్రం రెండు పూటల స్పెషల్ క్లాస్ లు నిర్వహించనున్నట్లు తెలిపారు. పదవ తరగతి విద్యార్థి జీవితం లో ఒక కీలక దశ అన్నారు. పిల్లలు ఈ దశ ను విజయ వంతం గా ముగించి ఉన్నత స్థాయికి చేరు కోవాలన్నారు. ఆయన వెంట మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్, పాఠశాల గెజిటెడ్ హెడ్ మాస్టర్ కే కృష్ణమోహన్ రావు, ఉపాధ్యాయులు ఎం మోహన్, సుధారాణి, ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ శ్రీమతి విజయ లక్ష్మి, తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఆదర్శ గ్రామ సర్పంచ్ పాలకవర్గం



**తూప్రాన్ డిసెంబర్ 31 సిరి న్యూస్**తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామ అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను బుధవారం రోజు పాలకవర్గ సభ్యులతో కలిసిన సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ కలెక్టర్ కార్యాలయంలో కోరారు పంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ నూతన పాలకవర్గానికి సూచించారు అదేవిధంగా అడిషనల్ కలెక్టర్ నగేష్ గౌడ్ డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు జెడ్పి సీఈఓ ఎల్లయ్య డి పి ఓ యాదయ్య తూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్రారెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసన ఉప సర్పంచ్ పల్లెపాటి స్వామి మాజీ సర్పంచ్ నవీన్ యాదవ్ వార్డు సభ్యులు సరిత పరమేష్ గౌడ్ జిన్న కృష్ణ పిట్ల వేణురేఖ నాగరాజు గౌడ్ నాయకులు కొండల్ రెడ్డి లు పాల్గొన్నారు



# గీతంలో రక్తదాన శిబిరం



**పటాన్ చెరు, డిసెంబర్ 31, (సిరి న్యూస్) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు లోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం నాడు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ఎస్ అధ్యాపక, విద్యార్థి సమన్వయకర్తలతో కలిసి, గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దాదాపు 140 మంది విద్యార్థి స్వచ్ఛంద సేవకులు ఈ శిబిరంలో ఉత్సాహంగా పాల్గొని, రక్తదానం చేశారు. దాతలకు ఎన్టీఆర్ ట్రస్టు ప్రశంసా పత్రాలను ప్రదానం చేయడంతో పాటు రిఫ్రెష్‌మెంట్లను కూడా అందజేసింది. ఇటువంటి నిస్వార్థ చర్యలు ప్రాణాలను కాపాడటమే కాకుండా ఇతరులు ముందుకొచ్చి సమాజ హితానికి దోహదపడేలా ప్రేరేపిస్తాయని నిర్వాహకులు విద్యార్థుల



దాతృత్వాన్ని ప్రశంసించారు. రక్తదానం నిజంగా ప్రాణదానం వంటిదని, ఇది వ్యక్తులను, సమాజాన్ని బలోపేతం చేసే ఒక నిస్వార్థమైన చర్యగా వారు అభివర్ణించారు.

# రామ చంద్ర పురంలో పీఆర్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎంఈఓ



**పటాన్ చెరు, డిసెంబర్ 31, (సిరి న్యూస్):** పీ ఆర్ టీ యు టీ ఎస్ సంఘం 2026 వ సంవత్సరం క్యాలెండర్ ను రామ చంద్ర పురం మండల విద్యాధికారి ఆర్ రాములు బుధవారం నాడు ఆవిష్కరించారు. నూతన సంవత్సరం 2026 నూతన పీ ఆర్ టీ యు టీ ఎస్ క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బి ఎచ్ ఈ ఎల్ లో రామ చంద్ర పురం మండల విద్యాధికారి ఎం. రాములు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. మండల అధ్యక్షులు కే. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏం. అశోక్ రెడ్డి, పీ ఆర్ టీ యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జీ హరి శంకర్, రాష్ట్ర కార్యదర్శి ఏం వసంత్, రాష్ట్ర బాధ్యులు ఎం ముకుంద రెడ్డి, జీ సురేందర్ రెడ్డి, జిల్లా భాధ్యులు భూపాల్ రెడ్డి, టీ రాజేశ్వర్, ఎం ఏ రషీద్, కె. గణేష్, ఎం. లక్ష్మణ్, దేవేంద్ర భారతి, రాజేశ్వర్ శర్మ, టీ. లలిత ప్రశాంతి, ఏ ఉమా రాణి, కే మాధురి, మంజు లత, వనజ, పీ ఆర్ టీ యు తదితరులు పాల్గొన్నారు.

**జిన్నారం లో...**
**పి ఆర్ టీ యు టీ ఎస్**

మండల శాఖ ఆధ్వర్యంలో జిన్నారం లో కూడా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా చేపట్టారు. పి ఆర్ టి యు టీ ఎస్ మండల అధ్యక్షులు ఎచ్ వీ అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి జీ వీ జీ కె పవన్ రాజు, మండల విద్యాధికారి కే విజయ్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మృదుల, జడ్పిహెచ్ఎస్ శివనగర్ ప్రధానోపాధ్యాయురాలు సంధ్య చేతుల మీదుగా బుధవారం నాడు స్థానిక మండల వనరుల కేంద్రం లో సంగారెడ్డి జిల్లా 2026 వాల్ క్యాలెండర్, జిన్నారం మండల శాఖ 2026 టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల శాఖ అధ్యక్షుడు అనిల్ కుమార్, జిన్నారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి జి వి జి కే పవన్ రాజు, రాష్ట్ర అసోసియెట్ అధ్యక్షులు మొగిలి మాల, దావునూరి చంద్రశేఖర్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మ ఋషి, సత్యనారాయణ , త్రిశూల్ నాథ్ , రాజిరెడ్డి, వెంకటేష్ , ఫణి రాజు, బాబురావు, రవికుమార్ , పటేల్ వెంకటరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చైతన్య హై స్కూల్ ఆన్యువల్ డే అలరించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు

- ముఖ్య అతిథిగా ఎంఈఓ నాగేశ్వర్ నాయక్
- గౌరవ అతిథిగా పాల్గొన్న మాజీ ఎం ఈ ఓ పీపీ రాథోడ్



**పటాన్ చెరు, డిసెంబర్ 31, (సిరి న్యూస్) :** పటాన్ చెరు పట్టణం సాయిరాం నగర్ కాలనీ లోని శ్రీ చైతన్య హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ నర్సింలు నేతృత్వంలో జరిగిన ఈ వార్షికోత్సవ వేడుకల్లో పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా నిర్వహించారు. పాఠశాల వార్షికోత్సవాన్ని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. విద్యార్థులు వేసిన స్టెప్పులు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమానికి పటాన్ చెరు మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ ముఖ్య అతిథిగా, రామచంద్రాపురం మాజీ ఎంఈఓ పీపీ రాథోడ్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ.. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ నరసింహ ఆధ్వర్యంలో కొనసాగుతున శ్రీ చైతన్య హై స్కూల్ లో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. పటాన్ చెరు ప్రాంతం లోని టాప్ స్కూళ్ళలో శ్రీ చైతన్య హై స్కూల్ ఒకటి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు విజయలక్ష్మి, కో డైరెక్టర్ కే.సాయి వినయ్, శ్రీ చైతన్య సీబీఎస్సీ హై స్కూల్ ప్రిన్సిపాల్ కే.వినయ, శ్రీ చైతన్య హై స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ వీ.సంధ్యారాణి, ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఐఐటీ, జేఈఈ, నీట్ ర్యాంకర్స్ కు మెడల్స్ బహుకరణ




**సదాశివపేట. డిసెంబర్ 31. (సిరి న్యూస్)** జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, సదాశివపేట నందు జరిగిన కార్యక్రమంలో ఓలియంపేడ్, ఐఐటి, జేఈఈ నీట్ నవంబర్ నెలలో జరిగిన టెస్ట్ విజేతలకు ప్రముఖ న్యూరో సర్జన్ డా .రవీంద్ర నాథ్ గోటేటి మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించినప్పుడు మాత్రమే అత్యున్నత స్థానానికి ఎదుగుతారని దానికోసం పక్క ప్రణాళికతో చదవాలని సూచించారు. జీనియస్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు ఐఐటి, నీట్ పోటీ పరీక్షలకు ఇప్పటినుండి అత్యుత్తమ శిక్షణ ఇవ్వడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, సెక్రటరీ, పోల వెంకటేశం, కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి డైరెక్టర్ అమరేందర్ రెడ్డి ప్రిన్సిపల్ ప్రీతి ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అందోల్ నియోజకవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

- 2026 సంవత్సరం అందరికీ బాగుండాలి
- మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు



**అందోల్ డిసెంబర్ 31 (సిరిన్యూస్)** 2025 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2026 సంవత్సరం ప్రతి ఒక్కరికి కలిసి రావాలని మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ 2026 వ సంవత్సరంలో సకలంలో వర్షాలు కురిసి రైతులు పాడి పంటలతో షష్య శ్యామలంగా ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అని చిట్టిబాబు అన్నారు. ఆందోల్ నియోజకవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు అని ఆయన తెలియజేశారు.

## గ్రీటింగ్ కార్డులు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**అందోల్ డిసెంబర్ 31 (సిరి న్యూస్)** జోగిపేటలో ఎస్సీ హాస్టల్ కు సంబంధించి చిన్నారి మా చెల్లెలు అలాగే హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మి మేడం సహా విద్యార్థులు కృపాలిక, కీర్తన, మాధురి, సంధ్య, కావేరి, అంబిక, శ్రావణి నేడు జరగబోయే నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేయడానికి ఎమ్మార్వో మధుకర్ రెడ్డి, సీఐ అనిల్ కుమార్, ఎస్సై పాండు, అలాగే అందోల్ జోగిపేట మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులకు గ్రీటింగ్ కార్డు ఇచ్చిన విద్యార్థులకు హాస్టల్ వార్డెన్ విజయ లక్ష్మి విద్యార్థులకు పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నూతన సంవత్సరం 2026 మనందరిలో రోజువారి జీవితంలో పోరాటాన్ని విజయాన్ని, ఆనందాన్ని సంతోషాన్ని ప్రతి ఒక్కరి కుటుంబాలకు ఆ భగవంతుడు అందజేయాలని కోరుకుంటూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు అని విద్యార్థులు తెలియజేశారు.

# రైతుబంధు వెయ్యని అసమార్థత ప్రభుత్వం

- అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న రైతులను వేధిస్తున్న రేవంత్ రెడ్డి
- బిఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషణం



**అందోల్ డిసెంబర్ 31 (సిరిన్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు రైతుబంధు వేయకుండా కనీసం యూరియా బస్తాలు ఇవ్వకుండా రైతులను ఎన్ని ఘోషలు పెడుతున్నారు అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషణం అన్నారు. నీకు నిజంగా రైతులపై ప్రేమ ఉంటే జనవరి ఫస్ట్ కు రైతుబంధు వేయండి రైతులు యాసంగి పంటలు వరి నాటు వేసుకుంటారు కాబట్టి యూరియా బస్తాలు సప్లై చేయండి అని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేసీఆర్ కు టార్గెట్ చేసుకొని తిట్టడం తప్ప మీరు చేసింది ఏం లేదని ఆయన అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆరు గ్యారెంటీ ల గురించి మరియు 420 హామీల గురించి అడిగితే పండబెట్టి తొక్కుతా, పేగు మెడలో వేసుకొని తిరిగేస్తా, లాగులలో తొండలు విడుస్తా, అనే మాటలు మర్చిపోయి ఇప్పటికైనా నూతన సంవత్సరంలో 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేసే దిశగా మీ కార్యచరణ ఉండాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషణం అన్నారు.